క్లుప్తంగా

ఎమ్మెల్యే సతీమణి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం: పలువురు బాధితులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఆర్థికసాయం అందించారు. పట్టణంలోని 33వవార్డులో గతనెల 20న వినాయక మంటపం వద్ద డ్యాన్స్ చేస్తూ ప్రసాద్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మృతుని భార్య మనీషాకు రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు. పట్టణానికి చెందిన దాదాపీర్, బత్తలపల్లికి చెందిన మహమ్మద్‌పీరా వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేశారు. ముగ్గురు బాధితులకు మొత్తం రూ.80 వేలు నగదు అందజేశారు.

హిందువులు సంఘటితం కావాలి



ప్రసంగిస్తున్న వేణుగోపాల్

బత్తలపల్లి: హిందూ ధర్మాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రపన్నే వారికి హిందువులందరూ సంఘటితమై బుద్ధి చెప్పాలని జిల్లా ప్రఖండ అధ్యక్షులు పులిచెర్ల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లికి చేరుకున్న శౌర్య జాగరణ యాత్రకు బత్తలపల్లిలో ఘన స్వాగతం లభించింది. విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ప్రఖండ సభ్యుల ఆధ్వర్యంలో బత్తలపల్లి నాలుగు ప్రధాన రహదారుల వెంబడి శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో పులిచెర్ల వేణుగోపాల్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ఎవరైనా అవహేళన చేస్తే తగిన విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ సభ్యులు షరాబ్ యోగానందాచారీ, సంద్రా రామకృష్ణ, కొమ్మినేని వెంకటేష్, ప్రసాద్, కుమ్మర వెంకటరమణ, వన్నూరయ్య, శేఖర్, లక్ష్మానాయుడు, జొన్నలగడ్డ రంగానాయుడు, శ్రీరాములు, అనిల్, రామాంజి, కిరణ్, సతీష్, ఆనంద్, పురుషోత్తం, సాయినాథ్ తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ

అమడగూరు: మండల ఎస్‌ఐగా బలరామయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు. మండల వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



ఎస్‌ఐ బలరామయ్య

ఉద్యాన పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలి



సీఎస్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: జిల్లాలో ఉద్యాన పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా అగ్రీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సోమవారం రొళ్ల మండలంలోని వద్రహట్టి గ్రామంలో చిరుధాన్యాల పంటల పరిశీలనకు విచ్చేసిన ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అగ్రీ బోర్డు మెంబర్ హనుమంతరెడ్డి ఉన్నారు.

పింఛన్ ఇచ్చి.. సంతోషం పంచి

నల్లమాడ: నల్లమాడకు చెందిన బాల రమేష్ అనే వికలాంగుడికి ప్రభుత్వం నెలనెలా రూ. 3 వేల పింఛన్ మంజూరు చేస్తోంది. బతుకుదెరువు కోసం రమేష్ కుటుంబం రెండు నెలల క్రితం తాడిపత్రికి వలస వెళ్లింది. చెట్టు మీద నుంచి కింద పడటంతో కాళ్లు, వెన్నెముక దెబ్బతిని రమేష్ మంచం మీద నుంచి కదలలేని దుస్థితి. నల్లమాడకు చెందిన వలంటీర్ ఈటి హరీష్ సోమవారం సొంత ఖర్చులతో తాడిపత్రికి వెళ్లి రమేష్‌కు పింఛన్ అందజేశాడు. గత నెలలో కూడా ఇదేవిధంగా తాడిపత్రికి వెళ్లి పింఛన్ అందజేసినట్లు వలంటీర్ తెలిపారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గొట్లూరు అనాథాశ్రమంలో వుంటున్న రజనీ అనే పేషెంట్‌కు సోమవారం డయాలసిస్ పెన్షన్ కింద రూ. 10 వేలను వలంటీర్ అరుణ అనాథాశ్రమానికి వచ్చి అందజేశారు. పేషెంట్‌ది పెనుకొండ మండలం గుట్టూరు గ్రామం. కొంత కాలంగా ధర్మవరం మండలం గొట్లూరు అనాథాశ్రమంలో ఉంటున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. పరిస్థితి గమనించిన వలంటీర్ పెన్షన్ కోసం దరఖాస్తు చేయించారు. వెంటనే మంజూరు అయిన పెన్షన్‌ను స్వయంగా అనాథాశ్రమానికి వచ్చి అందజేశారు.

మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం



తలుపుల: గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ధర్మవరం ప్రభుత్వ కళాశాలలో గాంధీజీ సేవలపై ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



బత్తలపల్లి: మహాత్ముడి చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి
- ఘనంగా గాంధీజీ జయంతి

కదిరి టౌన్: మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కదిరి మున్సిపల్ పాఠశాల వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యాగ్రహం అనే ఆయుధంతో అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించి పెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతిపిత సేవలు మరువలేం

తలుపుల: దేశ స్వాతంత్ర్యం కోసం జాతిపిత మహాత్మగాంధీ చేసిన సేవలు మరవలేనివని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని కుర్లి సచివాలయంలో గాంధీజీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తలుపుల సచివాలయంలో సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు పంచాయతీ వర్కర్లకు 25 కిలోల బియ్యం, బట్టలు, నూనె సామగ్రి ఎమ్మెల్యే, సర్పంచ్ శ్రీలత చేతుల మీదుగా పంపిణీ చేయించారు. జేసీసీ మండల ఇన్‌చార్జ్ టోపీ రమణ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి గృహసారథుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సీనియర్ నాయకులు కుర్లి శివారెడ్డితో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు. ఉడమలకుర్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బయపురెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శకుంతల, ఈఓ మాదవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహాత్మునికి నివాళులు

కదిరి టౌన్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత, సిబ్బంది జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సీపీఎం, సీపీఐ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కదిరి అర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ అంజనప్ప మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ జయంతి

తనకల్లు: మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం మహాత్మా గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన మార్గంలో అందరూ నడవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనందయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో..

గాండ్లపెంట: మండల పరిధిలోని 7 గ్రామ సచివాలయాల్లో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ సభలు నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సచివాలయ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మహనీయుడు గాంధీ

బత్తలపల్లి: అహింసా మార్గం ద్వారా, సత్యమేవ జయతే నినాదంతో పోరాడిన మహనీయుడు గాంధీజీ అని పలువురు కొనియాడారు. సోమవారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, ప్రాంతీయ పశువైద్యశాలతో పాటు 11 గ్రామ సచివాలయాల్లో గాంధీజీ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీడీఓ సాయి మనోహర్, సీఎస్‌డీటీ శారద, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఈఓఆర్డీ దివాకర్, మల్లిఖార్జున, చిన్నసూరీ, పోట్లమర్రి సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచు అక్కిం దామోదర్, హనుమంతరెడ్డి, బండి నాగభూషణ, కమతం శంకర్, ముసలప్ప తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, సేవేనాయక్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ మండలంలో..

నల్లమాడ: నల్లమాడలోని సత్యమ్మ కూడలిలో కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ పఠాన్ గౌస్‌బాషా ఆధ్వర్యంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌస్‌బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ మార్గంలో నడవాలి

కనగానపల్లి: జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతియుత మార్గంలోనే అందరూ నడవాలని తహసీల్దార్ రమాదేవి తెలిపారు. మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు జాతిపిత చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతిపిత సిద్ధాంతాలు పాటిద్దాం

ఎన్‌పీకుంట: జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటిద్దామని ఎంపీపీ ఈటి రాము, ఎంపీడీఓ ఆదినారాయణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని ఎల్‌బీ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ శ్రీధర్, దనియానిచెరువు సచివాలయంలో సర్పంచులు దిల్షాద్, రాధా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, గ్రామసభ ఏర్పాటు చేశారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: మండల కేంద్రంలోని సచివాలయం -2, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శకుంతల, మండల కన్వీనర్ హైదర్ వలి, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీలు లక్ష్మిదేవి, సుమియా, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

సత్యాగ్రహంతోనే దేశానికి స్వాతంత్ర్యం

ధర్మవరం అర్బన్: శాంతి, అహింస, సత్యాగ్రహంతోనే భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అధ్యాపకులు గోపాల్‌నాయక్, త్రివేణి, చిట్టెమ్మ, షమీవుల్లా, కిరణ్‌కుమార్, పావని, భువనేశ్వరి, ఆనంద్, హేమావతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

గాంధీ ఆశయ సాధనకు అందరి కృషి ఎంతో అవసరమని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గూడూరు మోహన్‌దాస్ తెలిపారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శాగా సురేష్, వరప్రసాద్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ జయంతిని సీనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీఓ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

- గొట్లూరు అనాథాశ్రమంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు, అనాథలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మనోహర్ గుప్తా, అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి, కార్యదర్శి చిన్నప్ప, ట్రెజరర్ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు జింకా చిన్నప్ప, మంజునాథ్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

20 మంది రక్తదానం

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఆర్డీటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్వీ కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శిబిరం నిర్వహించారు. 20 మంది రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శర్మ, లెప్రసీ, క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జ్ కిషోర్‌కుమార్, బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ సునీత, తదితరులు హాజరయ్యారు.

సమాజానికి చెడు చేయొద్దు

ధర్మవరం: మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సబ్‌జైలు సూపరింటెండెంట్ బ్రహ్మారెడ్డి తెలిపారు. ధర్మవరంలోని సబ్‌జైలులో సోమవారం గాంధీజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని బతకాలని తెలిపారు. సమాజానికి చెడు చేయకుండా జీవించాలన్నారు. ఖైదీలకు స్వీట్లు పంచిపెట్టారు.

రేపటి నుంచి 'ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలు

పుట్టపర్తి అర్బన్: మండలంలోని గ్రామాల్లో బుధవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి నాగరాజునాయక్, డాక్టర్ నాగార్జున పేర్కొన్నారు. బుధవారం అమగొండపాళ్యం, 5వ తేదీ నిడిమామిడి, 6వ తేదీ దిగువ చెర్లోపల్లి, 7వ తేదీ పెడపల్లి-1, 10వ తేదీన చెర్లోపల్లి, 11వ తేదీ పెడపల్లి-2, 12వ తేదీ రాచువారిపల్లి, 13వ తేదీ వెంకగారిపల్లి సచివాలయాల పరిధిలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నేడు పలు గ్రామాల్లో..

కనగానపల్లి: మండలంలోని ముక్తాపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పంచాయతీ కార్యదర్శి వెంకటరాముడు తెలిపారు. స్థానిక సచివాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్య సిబ్బంది స్థానిక గ్రామాల ప్రజలు ఆరోగ్య సేవలను ఉచితంగా అందిస్తారన్నారు.

గాండ్లపెంట: గొడ్డువెలగల గ్రామ సచివాలయంలో మంగళవారం మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పెషలిస్టు డాక్టర్ పాల్గొననున్నట్లు చెప్పారు.

తాడిమర్రి: మండల పరిధిలోని చిల్లవారిపల్లి గ్రామంలో మంగళవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరగనున్న కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది బీపీ, షుగర్, రక్త మూత్ర, కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

దొరిగిల్లులో 6న..

ముదిగుబ్బ: దొరిగిల్లు గ్రామంలో ఈ నెల 6న 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హెల్త్ క్లీనిక్ సీహెచ్ఓ భారతి తెలిపారు. బీపీ, షుగర్, దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారు, బాలింతలు హాజరుకావాలని సూచించారు.

గాంధీజీ కల సీఎం జగన్‌తో సాకారం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

అమడగూరు: గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలో నూతనంగా నిర్మించిన చినగానిపల్లి రైతు భరోసా కేంద్రం, అమడగూరు, కస్సముద్రం, మహమ్మదాబాద్ గ్రామ సచివాలయ భవనాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందాలనే పెద్ద సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, వ్యవసాయ గోదాములు, గ్రామ వలంటీర్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చారన్నారు. సుమారు 600 పనులకు సంబంధించి సర్టిఫికెట్లు గ్రామ సచివాలయాల్లోనే అందుబాటులో ఉంటాయన్నారు. ఏ ప్రభుత్వ పథకమైనా వలంటీర్ ద్వారా ఇంటికే చేరుతోందన్నారు. గతంలో గ్రామానికి ఒక ఏఎన్ఎం ఉండేవారని, ప్రస్తుతం ప్రతి పంచాయతీలో 6 మంది వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ తిరుగుతూ సేవలందిస్తున్నారన్నారు . వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి రాగానే ప్రతి గ్రామానికి ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్ల చొప్పున అందుబాటులోకి వచ్చి సేవలు అందిస్తారన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఇన్ని మార్పులు తెచ్చిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, పుట్టపర్తి మున్సిపాలిటీ పార్టీ పరిశీలకుడు శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ శేషారెడ్డి, రాష్ట్ర బట్రాజుల డైరెక్టర్ మధుసూదన్‌రాజు, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, సొసైటీ అధ్యక్షుడు బొట్టుస్వామి, పార్టీ పరిశీలకుడు డాక్టర్ సురేష్, సర్పంచులు సరస్వతమ్మ, షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సునీత, ఎంపీటీసీలు గంగులమ్మ, లక్ష్మీదేవి, పెద్దప్పయ్య, నాయకులు నక్కలచిన్నప్ప, నాగరాజు, వెంకటరెడ్డి, సిభక్తుల్లా, భాషా, హరినాథరెడ్డి, రవీంద్రరెడ్డి, నరసింహారెడ్డి, లోకేష్‌రెడ్డి, మంజునాథరెడ్డి, ఉత్తప్ప, తదితరులు పాల్గొన్నారు.



చినగానిపల్లి ఆర్బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

గృహసారథుల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

ఎన్‌పీకుంట: గృహసారథుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలంటూ సచివాలయ కన్వీనర్లకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సూచించారు. సోమవారం వెలిచలమల, గొకనపేట, టీఎస్‌పల్లి, మరికొమ్మదిన్నె, ఎస్.పీ.కుంట పంచాయతీలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. గృహసారథుల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్, ఆంజి, మాధవరెడ్డి, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ఒడ్డిపల్లికి చెందిన ఈశ్వరమ్మ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నాయకులతో కలిసి సోమవారం మృతురాలి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10,000 ఆర్థిక సాయం అందించారు.

రోడ్ల నిర్మాణాలతో వార్డులకు కొత్త శోభ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ధర్మవరం: పట్టణంలోని పలు వార్డుల్లో నూతనంగా వేస్తున్న రోడ్లతో కొత్తశోభ వస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, 1వవార్డు కౌన్సిలర్ చెలిమి రామకృష్ణమ్మ, ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్నలు తెలిపారు. పట్టణంలోని 1వవార్డులో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు నూతన రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. పట్టణంలోని అత్యవసరమైన వార్డుల్లో నూతనంగా రోడ్లు నిర్మిస్తున్నామని చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పలు కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు సోమవారం జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీడీఓ సాయి మనోహర్, పంచాయతీరాజ్ మండల ఇంజినీర్ రమణయ్య, ఈఓఆర్డీ దివాకర్ భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యాధరి పాఠశాల సమీపంలో డ్రైనేజీ నిర్మాణానికి పంచాయతీ నిధుల కింద రూ.3 లక్షలు నిధులు విడుదల చేశామన్నారు. నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి నిర్మాణానికి నేడు భూమి పూజ

తాడిమర్రి: స్థానిక జెడ్పీహెచ్ఎస్ వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూమి పూజ చేయనున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వరెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం నుంచి తాడిమర్రి మీదుగా వైఎస్సార్ జిల్లా లింగాల మండలం పార్నపల్లి వరకు సుమారు 30 కిలో మీటర్ల వరకు రెండు లైన్లుగా రూ.8.10 కోట్ల నిధులతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు వారు ప్రకటనలో పేర్కొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



విజేత జట్టుకు నగదు, ట్రోఫీ అందజేస్తున్న డాక్టర్ కడపల మోహన్ రెడ్డి, డాక్టర్ బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ నివాసంలో వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి యువతలో క్రీడాస్ఫూర్తిని బత్తల హరిప్రసాద్ పెంపొందింపజేస్తున్నారని చెప్పారు. బత్తల హరిప్రసాద్ మాట్లాడుతూ యువతతో పాటు ప్రజలందరికి తన సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మండలాలకు సంబంధించి టోర్నీ విన్నర్స్, రన్నర్స్‌కు రూ.1,35,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు. రాణీపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డా. బత్తల వెంకటరమణ, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు కేఎస్ బాహాద్దీన్, దశరథ్‌నాయుడు, సంపంగి గోవర్ధన్,ఏసురత్నం, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.